

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సభలకు ఆహ్వానిస్తున్న వారధి సంస్థ ప్రతినిధులు

'వారధి' ఆవిర్భావం.. 27న సమావేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సంఘం, సంస్కృతి, వాణిజ్యం (3సీ) ఈ మూడు ప్రధానాంశాలుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వారధి సంస్థ ఏర్పాటైంది. ఈ సంస్థ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు గంజి జగన్ బాబు తెలిపారు. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలో ఉండే చిన్న వ్యాపారులను అనుసంధానించడానికి తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఏఎంసీసీఐ) సంస్థ పనిచేస్తుందన్నారు. వారధి ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మార్గదర్శి సంస్థల ఎండీ శైలజా కిరణ్, సినీ నటుడు సాయికుమార్, పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వ్యాపారులు, సంస్కృతి, వాణిజ్య రంగాల ప్రముఖులు హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


స్వాధీనం చేసుకున్న సామగ్రి, వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సులభంగా డబ్బు సంపాదించాలని..

నకిలీ యూఎస్ డాలర్లు, నోట్ల ప్రింటింగ్

- నిందితుడి అరెస్టు
- రూ. 5 లక్షల విలువగల 500 ఫేక్ నోట్లు, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు నకిలీ నోట్లు తయారు చేసి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండలం, అమరచింత గ్రామానికి చెందిన కల్లి నవీన్‌కుమార్ డిప్లొమా ఇన్ మల్టీమీడియా పూర్తి చేశాడు. ఆర్థిక ఇబ్బందులు రావడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ నోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నోట్ల తయారీకి పనికి వచ్చే 45 జీఎస్ఎం పేపర్ కోసం ఇండియా మార్ట్‌లో వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన వ్యాపారి పరిచయం అయ్యాడు. నకిలీ నోట్ల తయారీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చాడు. నోట్ల తయారీ కోసం ప్రింటర్, కలర్స్ కొనుగోలు కోసం కర్నూల్‌లో ఉన్న స్నేహితుడిని నవీన్ సంప్రదించగా అతడు డబ్బు ఇవ్వడంతో ఎపిసన్ ప్రింటర్, కలర్స్ కొన్నాడు. ఈ ప్రింటర్ సాయంతో తీసిన రూ. 500నోట్లు సరిగా రాకపోవడంతో కోల్‌కతా వ్యాపారి నోట్లలో ఉండే కరెన్సీ త్రెడ్‌ను పోలిన పేపర్‌ను నవీన్‌కు పంపాడు. ఆ పేపర్‌తో సెక్యూరిటీ త్రెడ్ తయారు చేశాడు. త్రెడ్‌ను పేపర్లలో పెట్టి కొరియర్ ద్వారా కోల్‌కతా, విజయవాడ, గుజరాత్ పంపించాడు. యూఎస్ డాలర్ వాటర్‌మార్క్ షీట్లను కూడా తయారు చేసి వేర్వేరు ప్రాంతాలకు కొరియర్ చేశాడు.

నోట్లకు సంబంధించిన త్రెడ్‌లు సరఫరా చేస్తున్న తరుణంలో కోల్‌కతా వ్యాపారి గుజరాత్‌కు చెందిన వ్యక్తిని పరిచయం చేశాడు. గుజరాత్ వ్యక్తి నవీన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వచ్చాడు. నవీన్‌కు కరెన్సీ ప్రింట్ చేసేందుకు ఖరీదైన ప్రింటర్‌ను ఇప్పించాడు. నవీన్‌కు పేపర్ షీట్‌కు రూ.50 చొప్పున 25 లక్షల షీట్ ప్రింట్ చేసి ఇచ్చే ఆర్డర్ కూడా వచ్చింది. గుజరాత్‌కు చెందిన వ్యక్తి ఆర్డర్ మేరకు రూ.500 నకిలీ నోట్లు రూ.5 లక్షల విలువగలవి ప్రింట్ చేశాడు. ఈ నోట్లను డెలివరీ ఇచ్చేందుకు తుక్కుగూడ జంక్షన్‌లో వేచి చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. నిందితుడు నవీన్ నుంచి నకిలీ రూ.500 నోట్లు, రంగులు, ప్రింటర్, 45 జీఎస్ఎం పేపర్, కలర్స్ గాంధీ బొమ్మ వేసిన స్క్రీన్ ప్రింటింగ్ ఫ్రేములు, సెక్యూరిటీ దారం ఉన్న పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.



ఫుట్ అంకిల్ కేర్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

మధుమేహంతో పాదం సమస్యలు

- నరాలు బలహీనపడితే ఆకారంలో మార్పు
- అందుబాటులోకి ఆధునిక చికిత్స
- అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అంకిల్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయని అపోలో ఆస్పత్రి పిల్లల శస్త్రనిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ శేషబట్టారు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అండ్ అంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పు వస్తుందన్నారు. దీనికి ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతి చికిత్స అందిస్తున్నామన్నారు. కింగ్స్ కాలేజ్ ఆస్పత్రి(లండన్) ఫుట్ అంకిల్ సర్జన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు మాట్లాడుతూ.. మధుమేహ రోగుల్లో చలనం లోపిస్తే గుండె, మూత్రపిండాల వైఫల్యం, స్ట్రోక్ వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో మినహా భారతదేశంలో మరెక్కడా పాదం, చీలమండ సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. మధుమేహంతో బాధపడే రోగుల్లో చాలామందికి పాదం చీలమండ సమస్యలు ఉంటాయన్నారు. ఫుట్ అంకిల్ సర్జన్ వరుణ్ కొమ్మలపాటి, సీఈఓ. తేజస్వీరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి

- వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ఆస్పత్రులను నడిపించే వ్యక్తులు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ తదితరులు పాల్గొన్నారు.

కేసు నుంచి తప్పించేందుకు లంచం.. ఇన్‌స్పెక్టర్ అరెస్టు

హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేసు నుంచి పేరును తొలగించేందుకు లంచం తీసుకున్న ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. బాలు చౌహాన్ గతంలో ఓ మిస్సింగ్ కేసులో పేరును తప్పించేందుకు బాధితుడి నుంచి రూ. 1.50 లక్షలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకున్నాడు. బాలు చౌహాన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇతడి అవినీతిపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి లంచం తీసుకున్న విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. బాలును శుక్రవారం అరెస్ట్ చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

గృహ నిర్బంధాలు.. అరెస్టులు..

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో మిగిలిపోయిన స్థలాలకు శుక్రవారం కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో భారీ పోలీస్ బందోబస్తు మధ్య వేలం నిర్వహించారు. రెండు వైపులా రోడ్డును మూసేసి వాహనాల రాకపోకలతో పాటు పాదచారులను కూడా ఆరా తీసిన తర్వాతనే పంపించారు. పోలీసుల అత్యుత్సాహం వల్ల చాలా మంది ఎటువంటి డీడీలు లేకుండానే వేలం జరిగే


కేపీహెచ్‌బీ ప్లాట్ల వేలం ప్రక్రియ నేపథ్యంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, భర్త ఎండీ గౌసుద్దీన్‌ను పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్టు చేసిన దృశ్యం


కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు


అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన కేపీహెచ్‌బీ బీఆర్ఎస్ నాయకులు

చోటుకు వెళ్లడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసిందని చెప్పవచ్చు. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావును ఉదయం నుంచే హౌజ్ అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు మల్కన్నగారి కృష్ణారెడ్డి, జనగాం సురేష్ రెడ్డి, కట్టా నరసింగరావు, కన్నలత, రమా, హేమ, నారాయణమ్మ, పద్మా రెడ్డి, కాంతమ్మలతో పాటు జనసేనకు చెందిన కొల్లా శంకర్‌లను కేపీహెచ్‌బీలో అదుపులోకి తీసుకొని అల్లాపూర్ పీఎస్‌కు తరలించారు.

ఎన్టీఆర్ పేరుపై వినతిపత్రం

కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో నందమూరి తారకరామారావు పేరుతో ప్రభుత్వ పాఠశాలకు 2023లో అప్పటి కలెక్టర్ శంకుస్థాపన కూడా చేశారు. తాజాగా అదే గ్రౌండ్‌లో ఈ స్థలం హౌసింగ్‌బోర్డుకు చెందినదని


వార్డు కార్యాలయం వద్ద గుమిగూడిన వారితో మాట్లాడుతూ ఎస్సై శ్రీలతారెడ్డి

బోర్డు పెట్టారు. దీన్ని తొలగించాలని వేలంలో పాల్గొన్న అధికారులకు వినతపత్రం అందజేసేందుకు వెళ్లి తెదేపా మాజీ అధ్యక్షులు ఎస్కే. సత్తార్, ప్రధానకార్యదర్శి అట్లూరి దీపక్ చౌదరి వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు.

కట్టుదిట్టమైన భద్రత మధ్య వేలం పాటకు బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మందలపు సాయిబాబు చౌదరి వేలం జరిగే చోటకు వెళ్లి అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల కొనుగోలు చేసిన వారు నష్టపోతారని గట్టిగానే వాదించడంతో అంతా అవాక్కయ్యారు. మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీ వేలం పాటకు అడ్డు చెబుతూనే ఉండటంతో అందర్నీ అరెస్ట్ చేసినా లోపలికి వెళ్లి పార్టీ తరఫున గళం విప్పిన నాయకుడిగా మందలపు సాయిబాబు చౌదరి గుర్తింపు తెచ్చుకున్నారు.

బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

హౌస్ అరెస్టులపై నేతల అసహనం


ఇంటికే పరిమితమైన ఓల్డుబోయినపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు


పార్టీ నాయకులు, కార్యకర్తలతో తరలి వెళ్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అడ్డుకున్న బాలానగర్ పోలీసులు

బాలానగర్/ఓల్డుబోయినపల్లి/ఫతేనగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ భూముల వేలంపై కాంగ్రెస్ బీఆర్ఎస్ శ్రేణుల మధ్య గొడవలు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వేలం పాట జరుగ కుండా అడ్డుకుని నిరసన తెలిపేందుకు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుతో బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్ డివిజన్‌ల నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బయలు దేరి వెళుతున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని, పార్టీ నాయకులను బాలానగర్ పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లకుండా కొందరిని ఇళ్లకు పంపి మరికొందరిని హౌస్ అరెస్ట్ చేశారు.

- ఓల్డుబోయినపల్లి డివిజన్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలి వెళుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్‌ను, పార్టీ నాయకులు కార్యకర్తలను బోయినపల్లి పోలీసులు అడ్డుకున్నారు. నర్సింహ్మాయాదవ్, పార్టీ కార్యకర్తలు ఇంటి నుంచి బయటకు రాకుండా ముద్దం నివాసంలోనే ఉండి వారిని హౌస్ అరెస్టు చేశారు.
- ఫతేనగర్ నుంచి కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లకుండా కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, పార్టీ నాయకులను సనత్‌నగర్ పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు.

ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా..

కూకట్‌పల్లి: ప్రజాసమస్యలపై పోరాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు, కార్పొరేటర్లను హౌస్ అరెస్ట్ చేయడం సరికాదని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. కేపీహెచ్‌బీ హుడా అధికారులు ప్రభుత్వ స్థలాలను అశాస్త్రీయంగా వేలం వేస్తున్నారని, దీన్ని ప్రశ్నిస్తే నిర్బంధించడం సరికాదన్నారు.

ప్రజలను మోసం చేసి

భూములు అమ్మడం దుర్మార్గం: ఎమ్మెల్యే మాధవరం

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సామాన్య ప్రజల సొంతింటి కలను నిజం చేయడం కోసం ఏర్పడిన హౌసింగ్ బోర్డు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారి మోసపూరితంగా భూములను అమ్మడంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశరు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి మోసపూరిత వైఖరిని ఎండగడుతూ రోడ్డులో పోతున్న ప్లాట్ల వేలం ప్రక్రియను నిలిపివేయాలని ప్రకటించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఉదయం ఆరుగంటల నుంచి పెద్దఎత్తున పోలీసులను మోహరించి ఎక్కడికక్కడ హౌస్ అరెస్టు చేశారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు నాలుగు పోలీస్‌స్టేషన్ల సిబ్బందిని మొహరించి వేలంపాటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దని సూచించారు. జీఓ నంబర్ 6 ప్రకారం 100గజాల లోపు స్థలాన్ని పక్క ఇంటివారికి లేదా పక్కనే ఉన్న ప్లాట్ల యాజమానులకు మార్కెట్ వాల్యూ ప్రకారం కేటాయించాల్సి ఉన్నప్పటికీ వేలానికి పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ భూములను అమ్మితే అన్ని సక్రమంగా ఉంటాయని సామాన్య ప్రజలు నమ్మకంతో కొంటారని అయితే హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా నిబంధనల మేరకు హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో పాల్గొనేందుకు బ్యాంకు ద్వారా డీడీ తీసుకున్నా అనుమతించక పోవడం దుర్మార్గమన్నారు.

చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదాం

- కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఉషా ముళ్లపూడి ప్రధాన రహదారిలో ఉన్న డివైడర్‌పై మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు మొక్కలు శ్రీరామరక్షని, వాటిని నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భావితరాలు బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టి గౌడ్, రవీందర్, యూబీడీ సూపర్‌వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతి


రాజ్‌కుమార్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

బాలానగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పి. రాజ్‌కుమార్ శుక్రవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇందిరానగర్‌కు వెళ్లి రాజ్‌కుమార్‌కు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్‌లో జరుగుతున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

నేడు ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంప్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని రెనోవా హాస్పిటల్ సహకారంతో శనివారం వసంతనగర్‌లోని ఐడీపీఎల్ సొసైటీ లైబ్రరీలో ఉచిత లివర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మందలపు సాయిబాబుచౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, వివరాలకు 9959673594లో సంప్రదించాలని సూచించారు.

పరికి చెరువు నాలాపై ఆక్రమణల తొలగింపు

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో నాలాను అనుకొని నిర్మించిన రాజేశ్వరి వృద్ధాశ్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. నాలాను కబ్జాచేసి నిర్మాణం చేపట్టినట్లు గూండాల నరసింహ అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ మేరకు హైకోర్టు నాలా ఆక్రమణలు కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను అమలుపరుస్తూ జీహెచ్ఎంసీ స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేశారు. కూల్చివేతను నిలిపివేయాలంటూ ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి ఆందోళన చేయడంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇళ్ల మధ్యలోని వాటర్‌ప్లాంట్‌ను మూసేయాలి

నిర్వాహకుడికి కార్పొరేటర్ ఆదేశం


వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణరావు.. చిత్రంలో సాయిబాబానగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడు శంకర్, సలహాదారులు చంద్రశేఖర్‌రావు, రమణారెడ్డి తదితరులు

కూకట్‌పల్లి, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల మధ్యలో ఉన్న వాటర్‌ప్లాంట్‌ను మూసేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉరుకోమని వాటర్‌ప్లాంట్ నిర్వాహకుడిపై కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్ కాలనీలోని వాటర్‌ప్లాంట్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అక్కడ జరుగుతున్న అక్రమాలను వివరించారు. సుమారు 2వేల అడుగుల లోతు వరకు బోర్లు వేసి నీటిని తోడుతున్నారని, దీంతో చుట్టుపక్కల ఉన్న కాలనీల్లో జలాలు అడుగంటి పోతున్నాయని వాపోయారు. ఒక్కో వాటర్ ప్లాంటులో మూడుకు పైగా బోర్లు ఉన్నాయన్నారు. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి సోమేశ్, ఆర్ఐ అగస్టస్ సంఘటన స్థలానికి చేరుకుని ప్లాంట్లను పరిశీలించారు. వాటర్‌ప్లాంట్ కారణంగా ఎన్నో కాలనీల్లో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇళ్ల మధ్యలో ఉన్న ప్లాంట్‌ను మూసేయాలని ఓ వాటర్‌ప్లాంట్ యజమానికి కార్పొరేటర్ జూపల్లి సూచించారు. మూడు రోజులు గడువు కావాలని ప్లాంట్ యజమాని కోరడంతో లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని కాలనీ మహిళలు పట్టుబట్టారు. దీంతో ప్లాంట్ నిర్వాహకుడు లిఖితపూర్వకంగా రాసి కార్పొరేటర్‌కు, కాలనీమహిళలకు, ఆర్ఐకి అందజేశాడు.

రోడ్డు పనుల పరిశీలన..

సాయిబాబానగర్ ప్రధానరోడ్డులో గుంతలు ఉండటంతో ప్యాచ్ వర్క్ ప్రారంభించారు. ఈ పనులను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న చెత్తను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బందిని పిలిపించి చెత్తను తీసివేయించారు. పక్కనే ఉన్న ఇసుక డంపింగ్ యార్డు నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేయగా, రోడ్డుపైకి ఇసుక రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కాలనీ అధ్యక్షుడు శంకర్, చంద్రశేఖర్, రమణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

2న రాణా ప్రతాప్ నగర్ సంక్షేమ సంఘానికి ఎన్నిక

అల్లాపూర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణా ప్రతాప్ నగర్ సంక్షేమ సంఘానికి ఫిబ్రవరి 2న ఎన్నికలు జరగనున్నాయని మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్ తెలిపారు. ఇప్పటికే నామినేషన్ ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగియటంతో ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపిన వెంకటేష్, కాలనీ సంక్షేమ సంఘంలో 215 మంది సభ్యులున్నారని పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు జరగనున్న పోలింగ్‌కు సాయంత్ర 6 గంటలకు ఫలితాలు వెలువడుతాయి.

కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే

- డ్రైవర్లను సత్కరించిన డిపో డీఎం హరి


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డ్రైవర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ శేఖర్, డిపో డీఎం హరి

ఫతేనగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మనం వాహనం (కారు, బైకు ఇంకేదైన) నడిపే విధానం మన జీవితాన్నే కాదు పక్కవారు, రోడ్డున పోయే వారి జీవితాలను కూడ డిసైడ్ చేస్తుందని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ఎస్.శేఖర్, కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం హరి అన్నారు. శుక్రవారం డిపోలో డ్రైవర్స్ డే నిర్వహించారు. బస్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ఇంతవరకు ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని కూకట్‌పల్లి డిపోకు చెందిన ప్రమాద రహిత డ్రైవర్లు వి.ఎస్ బాబు, కరీముద్దీన్, ఇలియాస్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ శేఖర్ మాట్లాడుతూ భద్రత విషయంలో డ్రైవర్లు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, డిపో వెల్ఫేర్ మెంబర్ లక్ష్మీ శ్రీనివాసులు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

నీపైనే భారం - భద్రత మరువకు నేస్తం


డ్రైవర్స్ డే సందర్భంగా కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన రాజ్‌కుమార్ అనే డ్రైవర్‌కు గులాబీ పువ్వును అందజేసి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్న డిపో డీఎం హరి

-ఫతేనగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి)


విజేతలకు బహుమతులను అందజేస్తున్న డీజీపీ జితేందర్, సీపీ అవినాష్ మహంతి తదితరులు

రాష్ట్రాభివృద్ధిలో శాంతిభద్రతలది కీలకపాత్ర

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధిలో పెట్టుబడులు కీలకమని, అయితే పెట్టుబడులను ఆకర్షించడంలో శాంతి భద్రతలు కీలకపాత్ర పోషిస్తాయని డీజీపీ జితేందర్ అన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పలు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబరాబాద్ పరిధిలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, పోలీసులు, ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలు పరస్పరం సహకరించుకోవడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకంగా ఉన్నప్పటికీ స్పోర్ట్స్ మీట్‌లో అందరూ పాల్గొని మంచి ప్రతిభను కనబర్చారని ప్రశంసించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగానూ ఎంతో మేలు చేస్తాయని, అదే సమయంలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్‌లో చిన్న పిల్లల సంరక్షణ కేంద్రాన్ని, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ కోర్టులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డెవిస్, మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్, మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గేమ్ ఛేంజర్‌గా ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం

- ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజనీర్లది, ఆధునిక యంత్రాలది కీలకపాత్ర
- ఏస్ టెక్ ప్రదర్శనలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక మౌలిక సదుపాయాలతోనే నగరాలు అతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతాయని, ఇందులో ఆర్కిటెక్టులు, ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన ఏస్ టెక్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 21వ శతాబ్దంలో ఏ దేశమైనా, ఏ నగరమైనా ఆధునిక మౌలిక వసతులు ఉంటేనే ఆర్థికం గా, సామాజికంగా ఎదుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రస్తు తం హైదరాబాద్ మహానగరం ప్రపంచంలోనే పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మారిందన్నారు. ఇటీవల దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్-2025 సదస్సులో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా దావోస్‌లో ఇప్పటికే రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ పెట్టుబడులన్నీ కార్యరూపం దాల్చాలంటే అందరి మద్దతు కావాలని మంత్రి కోరారు. ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, కన్‌స్ట్రక్షన్ నిపుణులు అందరూ కలిసి పని చేయడంతో పాటు అడ్వాన్స్ ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంట్ ఉండాలన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ దశ, దిశను మార్చే సూపర్ గేమ్ చేంజర్‌గా ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం చేయబోతున్నామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ఫ్యూచర్ సిటీ నిర్మించబోతున్నామని, వీటితో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, మెట్రో విస్తరణ చేయబోతున్నామని పేర్కొన్నారు. ఇవన్నీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులేనన్నారు. వీటిని ముందుకు తీసుకుపోవాలంటే నిర్మాణ రంగంలో వచ్చిన అత్యాధునిక టెక్నాలజీ చాలా అవసరమన్నారు. వేగంగా మారుతున్న నిర్మాణ రంగ నైపుణ్యాలను మనం అందిపుచ్చుకున్నప్పుడే భవిష్యత్ తరాలకు స్థిరమైన భవిష్యత్‌ను అందించగలుగుతామని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో రైజింగ్‌లో ఉన్న తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఇలాంటి కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, ఎక్విప్‌మెంట్‌ను పరిచయం చేసే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఏస్ టెక్ ఎగ్జిబిషన్ పరిశ్రమలకు, నిర్మాణ రంగ అవసరాలను తీర్చే వేదికగా, తెలంగాణ భవిష్యత్‌ను, రాష్ట్ర నిర్మాణ రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సభలకు ఆహ్వానిస్తున్న వారధి సంస్థ ప్రతినిధులు

'వారధి' ఆవిర్భావం.. 27న సమావేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సంఘం, సంస్కృతి, వాణిజ్యం (3సీ) ఈ మూడు ప్రధానాంశాలుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వారధి సంస్థ ఏర్పాటైంది. ఈ సంస్థ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు గంజి జగన్ బాబు తెలిపారు. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలో ఉండే చిన్న వ్యాపారులను అనుసంధానించడానికి తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఏఎంసీసీఐ) సంస్థ పనిచేస్తుందన్నారు. వారధి ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మార్గదర్శి సంస్థల ఎండీ శైలజా కిరణ్, సినీ నటుడు సాయికుమార్, పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వ్యాపారులు, సంస్కృతి, వాణిజ్య రంగాల ప్రముఖులు హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



స్వాధీనం చేసుకున్న సామగ్రి, వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సులభంగా డబ్బు సంపాదించాలని..

నకిలీ యూఎస్ డాలర్లు, నోట్ల ప్రింటింగ్

- నిందితుడి అరెస్ట్
- రూ. 5 లక్షల విలువగల 500 ఫేక్ నోట్లు, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు నకిలీ నోట్లు తయారు చేసి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండలం, అమరచింత గ్రామానికి చెందిన కర్లి నవీన్‌కుమార్ డిప్లొమా ఇన్ మల్టీమీడియా పూర్తి చేశాడు. ఆర్థిక ఇబ్బందులు రావడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ నోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నోట్ల తయారీకి పనికి వచ్చే 45 జీఎస్ఎం పేపర్ కోసం ఇండియా మార్ట్‌లో వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన వ్యాపారి పరిచయం అయ్యాడు. నకిలీ నోట్ల తయారీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చాడు. నోట్ల తయారీ కోసం ప్రింటర్, కలర్స్ కొనుగోలు కోసం కర్నూల్‌లో ఉన్న స్నేహితుడిని నవీన్ సంప్రదించగా అతడు డబ్బు ఇవ్వడంతో ఎపిసన్ ప్రింటర్, కలర్స్ కొన్నాడు. ఈ ప్రింటర్ సాయంతో తీసిన రూ. 500నోట్లు సరిగా రాకపోవడంతో కోల్‌కతా వ్యాపారి నోట్లలో ఉండే కరెన్సీ త్రెడ్‌ను పోలిన పేపర్‌ను నవీన్‌కు పంపాడు. ఆ పేపర్‌తో సెక్యూరిటీ త్రెడ్ తయారు చేశాడు. త్రెడ్‌ను పేపర్లలో పెట్టి కొరియర్ ద్వారా కోల్‌కతా, విజయవాడ, గుజరాత్ పంపించాడు. యూఎస్ డాలర్ వాటర్‌మార్క్ షీట్లను కూడా తయారు చేసి వేర్వేరు ప్రాంతాలకు కొరియర్ చేశాడు.

నోట్లకు సంబంధించిన త్రెడ్‌లు సరఫరా చేస్తున్న తరుణంలో కోల్‌కతా వ్యాపారి గుజరాత్‌కు చెందిన వ్యక్తిని పరిచయం చేశాడు. గుజరాత్ వ్యక్తి నవీన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వచ్చాడు. నవీన్‌కు కరెన్సీ ప్రింట్ చేసేందుకు ఖరీదైన ప్రింటర్‌ను ఇప్పించాడు. నవీన్‌కు పేపర్ షీట్‌కు రూ.50 చొప్పున 25 లక్షల షీట్ ప్రింట్ చేసి ఇచ్చే ఆర్డర్ కూడా వచ్చింది. గుజరాత్‌కు చెందిన వ్యక్తి ఆర్డర్ మేరకు రూ.500 నకిలీ నోట్లు రూ.5 లక్షల విలువగలవి ప్రింట్ చేశాడు. ఈ నోట్లను డెలివరీ ఇచ్చేందుకు తుక్కుగూడ జంక్షన్‌లో వేచి చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. నిందితుడు నవీన్ నుంచి నకిలీ రూ.500 నోట్లు, రంగులు, ప్రింటర్, 45 జీఎస్ఎం పేపర్, కలర్స్, గాంధీ బొమ్మ వేసిన స్క్రీన్ ప్రింటింగ్ ఫ్రేములు, సెక్యూరిటీ దారం ఉన్న పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.



ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

మధుమేహంతో పాదం సమస్యలు

- నరాలు బలహీనపడితే ఆకారంలో మార్పు
- అందుబాటులోకి ఆధునిక చికిత్స
- అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ ఆంకిల్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయని అపోలో ఆస్పత్రి పిల్లల శస్త్రనిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ శేషబట్టారు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అండ్ ఆంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పు వస్తుందన్నారు. దీనికి ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతి చికిత్స అందిస్తున్నామన్నారు. కింగ్స్ కాలేజ్ ఆస్పత్రి(లండన్) ఫుట్ ఆంకిల్ సర్జన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు మాట్లాడుతూ.. మధుమేహ రోగుల్లో చలనం లోపిస్తే గుండె, మూత్రపిండాల వైఫల్యం, స్ట్రోక్ వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో మినహా భారతదేశంలో మరెక్కడా పాదం, చీలమండ సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. మధుమేహంతో బాధపడే రోగుల్లో చాలామందికి పాదం చీలమండ సమస్యలు ఉంటాయన్నారు. ఫుట్ ఆంకిల్ సర్జన్ వరుణ్ కొమ్మలపాటి, సీఈఓ తేజస్విరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి

- వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ఆస్పత్రులను నడిపించే వ్యక్తులు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ తదితరులు పాల్గొన్నారు.

కేసు నుంచి తప్పించేందుకు లంచం.. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేసు నుంచి పేరును తొలగించేందుకు లంచం తీసుకున్న ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. బాలు చౌహాన్ గతంలో ఓ మిస్సింగ్ కేసులో పేరును తప్పించేందుకు బాధితుడి నుంచి రూ. 1.50 లక్షలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకున్నాడు. బాలు చౌహాన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇతడి అవినీతిపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి లంచం తీసుకున్న విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. బాలును శుక్రవారం అరెస్ట్ చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

పెంపుడు జంతువుల కోసం పెటెక్స్

చిన్నారుల కోసం కిడ్స్ ఎక్స్‌పో

కిడ్స్ బిజినెస్ కార్నివాల్

హైటెక్స్‌లో ఈనెల 31 నుంచి నిర్వహణ

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మూడు ఆసక్తికరమైన ఎక్స్‌పోలకు నగరం వేదిక కాబోతుంది. ఈనెల 31 నుంచి మూడు రోజుల పాటు మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఈ మూడు ప్రదర్శనలు జరుగబోతున్నాయి. పెంపుడు జంతువుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటుగా ఆ రంగంలో వస్తోన్న నూతన ధోరణుల పట్ల పెంపుడు జంతువుల యజమానులకు అవగాహన కల్పిస్తూనే, వాటికి పలు పోటీలను సైతం నిర్వహించేందుకు పెటెక్స్ చిన్నారులకు వినోదం, విజ్ఞానం అందించేందుకు కిడ్స్ ఎక్స్‌పోతో పాటుగా తొలిసారిగా పిల్లల్లో వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌ను నిర్వహించబోతున్నారు.



సన్నాహక సమావేశంలో పెంపుడు శునకాలతో యువతులు

ఈ విశేషాలను తెలియజేయడానికి శుక్రవారం హైటెక్స్‌లో ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైటెక్స్ బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్ మాట్లాడుతూ పెటెక్స్ ఏడవ ఎడిషన్‌తో పాటుగా హైదరాబాద్ కిడ్స్ ఫెయిర్ 17వ ఎడిషన్‌ను నిర్వహించబోతున్నామని తెలిపారు. దీనితో పాటుగా తొలిసారిగా ఫిబ్రవరి 1-2 తేదీలలో కిడ్స్ బిజినెస్ కార్నివాల్ చేయబోతున్నామని పేర్కొన్నారు. చిన్నారులలో వ్యాపార ఆలోచనలు పెంపొందించడంతో పాటుగా వారి ఉత్పత్తులు ప్రదర్శించుకునే అవకాశం సైతం అందిస్తున్నామని వివరించారు. పెటెక్స్ ఎక్స్‌పోలో 60-65 మంది ఎగ్జిబిటర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. డాగ్ ఫ్యాషన్ షోతో పాటుగా వాటి గ్రూమింగ్ సంబంధిత అవగాహన కూడా ఇక్కడ కల్పిస్తామని తెలిపారు. అలాగే పిల్లుల కోసం ప్రత్యేక ప్రదర్శనలు, గుర్రాల ప్రదర్శన కూడా ఉండబోతుందని, 60కి పైగా ఆక్వేరియం చేపలు, 200కు పైగా రకాల పిల్లులు, పలు రకాల పక్షులు కూడా ప్రదర్శనకు వస్తాయని తెలిపారు. ఈ మూడు రోజుల ప్రదర్శనలో భాగంగా పిల్లల కోసం 4కే, 2కే, 1కే రన్‌లను హైటెక్స్‌లోనే నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనలలో భాగంగానే బేక్ షో కూడా ఏర్పాటు చేశామని, బేకింగ్ పరిశ్రమలో సరికొత్త ఆవిష్కరణలను సైతం ఇక్కడ ప్రదర్శించనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలు పూర్తి వినోదాత్మకంగా ఉంటూనే పిల్లలకు పలు అంశాలపై ఆసక్తి కలిగించేలా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎగ్జిబిషన్లకు స్పాన్సర్లుగా వ్యవహరిస్తోన్న పలు సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారని ఆయన ఆయన పేర్కొన్నారు.

టీఎన్‌జీఓస్ కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఎమ్మెల్యే గాంధీకి సమస్యలు వివరిస్తున్న టీఎన్‌జీఓస్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీఓస్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను, మంచినీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ టీఎన్‌జీఓస్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలోనే టీఎన్‌జీఓస్ కాలనీలో పర్యటిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలో సీసీరోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణరావు, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, సల్లావుద్దీన్, టీఎన్‌జీఓ కాలనీ వాసులు సుధాకర్, సంజీవయ్య, హనుమ, సాయిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పరికి చెరువు నాలాపై ఆక్రమణలు కూల్చివేత

హైదర్‌నగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ రామచంద్రకాలనీలో నాలాను అనుకొని నిర్మించిన రాజేశ్వరి వృద్ధుల అనాథాశ్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. నాలాను కబ్జాచేసి నిర్మాణం చేపట్టినట్లు గూండాల నరసింహ అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ మేరకు నాలా ఆక్రమణలు కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను అమలుపరుస్తూ జీహెచ్ఎంసీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేసింది. కూల్చివేతను నిలిపివేయాలంటూ ఆశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి ఆందోళన చేయటంతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్ట్రయికర్స్ సూపర్ షో

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెచ్‌పీజీఎల్)లో రెండో రోజు పోటీల్లో ఎంవైకే స్ట్రయికర్స్ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. శుక్రవారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో జరిగిన రెండో రౌండ్‌లో స్ట్రయికర్స్ జట్టు 199 పాయింట్లతో అగ్రశ్రేణి జట్టుగా నిలిచింది. గోల్ఫర్ సునీల్ 37 పాయింట్లతో ఆ జట్టును టాప్‌లో నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా రెండు రౌండ్లు ముగిసే సరికి అజైల్ దజన్ జట్టు 381 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలవగా స్వింగ్‌కింగ్స్ (378), స్ట్రయికర్స్ (365) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుదాం: కార్పొరేటర్

హైదర్‌నగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఉషాముళ్లపూడి ప్రధాన రహదారి ఓ ఉన్న డివైడర్‌పై మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు మొక్కలు శ్రీరామరక్షని, మొక్కలను నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. మన భావితరాలు బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, రవీందర్, యూబీడీ సూపర్‌వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో

ఆక్రమణలపై సమగ్ర సర్వే

- కాలనీలవాసులు ఆందోళన చెందొద్దు: హైడ్రా

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని పలు లే-అవుట్లలో పార్కులు, ఖాళీ స్థలాలు, రహదారుల ఆక్రమణలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. కొన్ని లే-అవుట్ల యజమానులు హైడ్రా సర్వే అంటూ స్థానికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి అవాస్తవ ప్రచారం నమ్మొద్దని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు. అమీన్‌పూర్‌లోని గోల్డెన్ కీ వెంచర్స్ యజమాన్యం తమ ప్లాట్లు ఆక్రమించారని వెంకటరమణ కాలనీవాసులు గతంలో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పరిసర ప్రాంతాల్లోని ఇతర కాలనీలవాసులు ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కొన్నాళ్ల క్రితం సర్వే నెంబ ర్ 152, 153లోని వెంకటరమణ కాలనీ పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్టు క్షేత్రస్థాయి సర్వేలో నిర్ధారించారు. కాలనీలోకి చొరబడి గోల్డెన్ కీ వెంచర్స్ ఆక్రమణలకు పాల్పడినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. దీనిపై లోతైన సర్వే చేయించేందుకు హైడ్రా సిద్ధమైంది. సర్వే ఆఫ్ ఇండియా, ఏడీ సర్వే విభాగాలతో కలిసి సంయుక్తంగా సర్వే చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలోని ఫిర్యాదులందిన కాలనీలు, లే-అవుట్లలో సమగ్ర సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. అందరి సమక్షంలో పారదర్శకంగా సర్వే నిర్వహిస్తామని, స్థానికులు భాగస్వాములు కావాలని రంగనాథ్ కోరారు. పలు ఆరోపణల నేపథ్యంలో గోల్డెన్ కీ సంస్థ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీవాసులు కూడా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని, సమగ్ర సర్వేలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. మునిసిపాలిటీల పరిధిలోని కాలనీలవాసులు ఆందోళన చెందాల్సిన పని లేదని, హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఎస్‌సీఐఐఎన్‌వీ బయోసైన్స్‌కు

అంతర్జాతీయ గుర్తింపు

- నిమిషాల్లో యూరినల్ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ల నిర్ధారణకు అవకాశం

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హెచ్‌సీయూలోని యాస్పైర్ బయోనెస్ట్ ఇంక్యుబేటెడ్ స్టార్టప్ ఎస్‌సీఐఐఎన్‌వీ (సైన్స్ అండ్ ఇన్నోవేషన్) బయోసైన్సెస్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ స్టార్టప్ సంస్థ రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఏఎంఆర్ఎక్స్ (యాంటి మైక్రోబీల్ రెసిస్టెన్స్) డిజిటల్ డయాగ్నస్టిక్ ప్లాట్‌ఫామ్‌కు ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తన ఎక్స్‌క్లూజివ్ ఏఐ కాఫీ టేబుల్ బుక్‌లో చోటు కల్పించింది. ఇటీవల సింగపూర్‌లో మైక్రోసాఫ్ట్ ఆవిష్కరించిన కాఫీటేబుల్ బుక్‌లో ప్రపంచంలోని టాప్ 200 ఫాస్ట్‌మూవర్స్ పేర్లు ఉండగా, వాటిలో ఎస్‌సీఐఐఎన్‌వీ స్టార్టప్ రూపొందించిన ఏఎంఆర్ఎక్స్ డిజిటల్ డయాగ్నస్టిక్ ప్లాట్‌ఫామ్ ఒకటి కావడం విశేషం. ఈ విషయమై స్టార్టప్ సీఈఓ బుర్రి కృష్ణారెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. యూరినల్ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ల నిర్ధారణకు ప్రస్తుతం 3నుంచి 4రోజుల సమయం పడుతుండగా, తాము రూపొందించిన ఏఎంఆర్ఎక్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిమిషాల వ్యవధిలోనే అత్యంత ఖచ్చితమైన డయాగ్నస్టిక్ ఫలితాలను ఇచ్చేందుకు వీలవుతుందన్నారు. యాంటి మైక్రోబయల్ రెసిస్టెన్స్‌ను గుర్తించడం ద్వారా వైద్యుల నుంచి ఖచ్చితమైన మందులు తీసుకొని రోగులు త్వరగా కోలుకునేందుకు వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోని కొన్ని ఆస్పత్రులు, ల్యాబొరేటరీల్లో ఏఎంఆర్ఎక్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ వినియోగంతో మంచి ఫలితాలు లభించాయన్నారు. తాజాగా తమ స్టార్టప్‌కు మైక్రోసాఫ్ట్ గుర్తింపు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఎస్‌సీఐఐఎన్‌వీ స్టార్టప్ రూపొందించిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌కు మైక్రోసాఫ్ట్ కాఫీ టేబుల్ బుక్‌లో చోటు లభించడం వలన.. ఇది ప్రపంచంలోని ఎన్నో వైద్య, ఆరోగ్య సంస్థలకు రోల్‌మోడల్ కానుందని సంస్థ సలహాదారులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ రెడ్డన్న తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు వారు అభినందనలు తెలిపారు.

పెట్రోల్ బంకు యజమానులతో అధికారుల చర్చలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చందానగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి'లో 'కంటిమీద కునుకు కరువు' అనే శీర్షికతో గురువారం వెలువడిన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్న బంకు యాజమానులతో చర్చలు జరిపారు. చందానగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ సునీతాప్రభాకర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేశారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమావేశం

చందానగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ కల్యాణ మండపంలో సర్వే సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ప్రత్యేక దృష్టి సారించిదన్నారు. సిబ్బంది సర్వే కచ్చితంగా చేయాలన్నారు. సూపర్ సర్వేను కూడా త్వరితగతిన ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లొంగొద్దని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.

నేడు నగరంలో రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సంగీతాభిమానులైన నగరవాసులను అలరించేందుకు రాయల్‌స్టాగ్ తమ బూమ్ బాక్స్‌తో నగరానికి వచ్చింది. నేడు గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో సంగీతం, ఆటలు, కళ, సంస్కృతితో వేడుక చేస్తామని నిర్వాహక బృందం తెలిపింది. బాలీవుడ్ గాయకులు అమిత్ త్రివేది, నిఖిత గాంధీతో పాటుగా ర్యాపర్ రఫ్తార్, డీజే యోగిలతో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టికెట్ల కోసం పేటీఎం ఇన్‌సైడర్‌ను చూడవచ్చని వారు పేర్కొన్నారు.

విజ్ఞాన్ సంస్థలది విలువలతో కూడిన విద్య

- వార్షిక వేడుకల్లో కోదండరాం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): విలువలతో కూడిన విద్యనందిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా గొప్ప సంస్థల్లో ఉన్నత స్థాయిలో ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దుతోన్న ఘనత విజ్ఞాన్ విద్యా సంస్థలదని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం మదీనాగూడలో ఘనంగా జరిగాయి. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రాంతి కుమార్‌తో కలిసి ముఖ్యఅతిథిగా కోదండరాం హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, విజ్ఞాన్‌లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 25 శాతం నుంచి 100 శాతం వరకు మెరిట్ స్కాలర్‌షిప్‌ను కోదండరాం అందజేశారు. సామాజిక బాధ్యతతో లావు రత్తయ్య విజ్ఞాన్ సంస్థను ప్రారంభించారని, 46 యేళ్లుగా విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా నూతన విద్యా విధానాలు రూపొందిస్తు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ సీహెచ్ మంజుల తెలిపారు. సమాజం పట్ల విద్యార్థుల బాధ్యత, వ్యక్తిత్వ వికాసంతో కూడిన నాయకత్వ లక్షణాలను పెంపొందించడంపై విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వీఎఫ్ఎక్స్ స్టూడియో ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): 'ఫన్ మోజీ' ఛానెల్‌తో యూట్యూబ్‌లో నవ్వులు పంచుతున్న టీం ఇప్పుడు డెమీ గాడ్ క్రియేటివ్స్ అంటూ వీఎఫ్ఎక్స్ సంస్థను ప్రారంభించింది. దీనితో పాటుగా మన్వంతర మోషన్ పిక్చర్స్ పేరిట కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను కూడా ప్రారంభించింది. గచ్చిబౌలిలో జరిగిన ఒక కార్యక్రమంలో నటుడు కిరణ్ అబ్బవరం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భగా ఫన్ మోజీ బృందం సుశాంత్ మహాన్, హరీష్, సంతోష్, సుధాకర్‌రెడ్డి, సాత్విక్ మాట్లాడుతూ 'యూట్యూబ్‌లో తమ ఫన్ మోజీకి మిలియన్ల మంది సబ్ స్క్రైబర్లు, బిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఆ ఉత్సాహంతో తాము సినిమా ప్రొడక్షన్‌లోకి రాబోతున్నామన్నారు. దీంతో పాటుగా వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా ప్రారంభించామని, తమ సంస్థలో 40 మంది ఉన్నట్లు తెలిపారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సభలకు ఆహ్వానిస్తున్న వారధి సంస్థ ప్రతినిధులు

'వారధి' ఆవిర్భావం.. 27న సమావేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సంఘం, సంస్కృతి, వాణిజ్యం (3సీ) ఈ మూడు ప్రధానాంశాలుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వారధి సంస్థ ఏర్పాటైంది. ఈ సంస్థ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు గంజి జగన్ బాబు తెలిపారు. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలో ఉండే చిన్న వ్యాపారులను అనుసంధానించడానికి తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఏంసీసీఐ) సంస్థ పనిచేస్తుందన్నారు. వారధి ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మార్గదర్శి సంస్థల ఎండీ శైలజా కిరణ్, సినీ నటుడు సాయికుమార్, పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వ్యాపారులు, సంస్కృతి, వాణిజ్య రంగాల ప్రముఖులు హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



స్వాధీనం చేసుకున్న సామగ్రి, వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సులభంగా డబ్బు సంపాదించాలని..

నకిలీ యూఎస్ డాలర్లు, నోట్ల ప్రింటింగ్

- నిందితుడి అరెస్ట్
- రూ. 5 లక్షల విలువగల 500 ఫేక్ నోట్లు, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు నకిలీ నోట్లు తయారు చేసి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండలం, అమరచింత గ్రామానికి చెందిన కర్లి నవీన్‌కుమార్ డిప్లొమా ఇన్ మల్టీమీడియా పూర్తి చేశాడు. ఆర్థిక ఇబ్బందులు రావడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ నోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నోట్ల తయారీకి పనికి వచ్చే 45 జీఎస్ఎం పేపర్ కోసం ఇండియా మార్ట్‌లో వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన వ్యాపారి పరిచయం అయ్యాడు. నకిలీ నోట్ల తయారీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చాడు. నోట్ల తయారీ కోసం ప్రింటర్, కలర్స్ కొనుగోలు కోసం కర్నూల్‌లో ఉన్న స్నేహితుడిని నవీన్ సంప్రదించగా అతడు డబ్బు ఇవ్వడంతో ఎపీసన్ ప్రింటర్, కలర్స్ కొన్నాడు. ఈ ప్రింటర్ సాయంతో తీసిన రూ. 500నోట్లు సరిగా రాకపోవడంతో కోల్‌కతా వ్యాపారి నోట్లలో ఉండే కరెన్సీ త్రెడ్‌ను పోలిన పేపర్‌ను నవీన్‌కు పంపాడు. ఆ పేపర్‌తో సెక్యూరిటీ త్రెడ్ తయారు చేశాడు. త్రెడ్‌ను పేపర్లలో పెట్టి కొరియర్ ద్వారా కోల్‌కతా, విజయవాడ, గుజరాత్ పంపించాడు. యూఎస్ డాలర్ వాటర్‌మార్క్ షీట్లను కూడా తయారు చేసి వేర్వేరు ప్రాంతాలకు కొరియర్ చేశాడు.

నోట్‌లకు సంబంధించిన త్రెడ్‌లు సరఫరా చేస్తున్న తరుణంలో కోల్‌కతా వ్యాపారి గుజరాత్‌కు చెందిన వ్యక్తిని పరిచయం చేశాడు. గుజరాత్ వ్యక్తి నవీన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వచ్చాడు. నవీన్‌కు కరెన్సీ ప్రింట్ చేసేందుకు ఖరీదైన ప్రింటర్‌ను ఇప్పించాడు. నవీన్‌కు పేపర్ షీట్‌కు రూ.50 చొప్పున 25 లక్షల షీట్ ప్రింట్ చేసి ఇచ్చే ఆర్డర్ కూడా వచ్చింది. గుజరాత్‌కు చెందిన వ్యక్తి ఆర్డర్ మేరకు రూ.500 నకిలీ నోట్లు రూ.5 లక్షల విలువగలవి ప్రింట్ చేశాడు. ఈ నోట్లను డెలివరీ ఇచ్చేందుకు తుక్కుగూడ జంక్షన్‌లో వేచి చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. నిందితుడు నవీన్ నుంచి నకిలీ రూ.500 నోట్లు, రంగులు, ప్రింటర్, 45 జీఎస్ఎం పేపర్, కలర్స్, గాంధీ బొమ్మ వేసిన స్క్రీన్ ప్రింటింగ్ ఫ్రేములు, సెక్యూరిటీ దారం ఉన్న పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.



ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

మధుమేహంతో పాదం సమస్యలు

- నరాలు బలహీనపడితే ఆకారంలో మార్పు
- అందుబాటులోకి ఆధునిక చికిత్స
- అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ ఆంకిల్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయని అపోలో ఆస్పత్రి పిల్లల శస్త్రనిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అండ్ ఆంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పు వస్తుందన్నారు. దీనికి ఆక్యూట్ చార్కాట్ డీసీఈ అనే అధునాతన న్యూరోపతి చికిత్స అందిస్తున్నామన్నారు. కింగ్స్ కాలేజ్ ఆస్పత్రి(లండన్) ఫుట్ ఆంకిల్ సర్జన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు మాట్లాడుతూ.. మధుమేహ రోగుల్లో చలనం లోపిస్తే గుండె, మూత్రపిండాల వైఫల్యం, స్ట్రోక్ వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో మినహా భారతదేశంలో మరెక్కడా పాదం, చీలమండ సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. మధుమేహంతో బాధపడే రోగుల్లో చాలామందికి పాదం చీలమండ సమస్యలు ఉంటాయన్నారు. ఫుట్ ఆంకిల్ సర్జన్ వరుణ్ కొమ్మలపాటి, సీఈఓ తేజస్వీరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి

- వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ఆస్పత్రులను నడిపించే వ్యక్తులు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ తదితరులు పాల్గొన్నారు.

కేసు నుంచి తప్పించేందుకు లంచం.. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేసు నుంచి పేరును తొలగించేందుకు లంచం తీసుకున్న ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. బాలు చౌహాన్ గతంలో ఓ మిస్సింగ్ కేసులో పేరును తప్పించేందుకు బాధితుడి నుంచి రూ. 1.50 లక్షలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకున్నాడు. బాలు చౌహాన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇతడి అవినీతిపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి లంచం తీసుకున్న విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. బాలును శుక్రవారం అరెస్ట్ చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి సమష్టిగా కృషి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పాలకవర్గం సభ్యులతో ఈటల రాజేందర్ గ్రూప్ ఫొటో

నిజాంపేట్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ 27వ చివరి సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ నీలారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మౌలికసదుపాయాల కల్పనకు పెద్దఎత్తున నిధులు విచ్చించి మోడల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్లుగా పనిచేసి, ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న పాలకవర్గం సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఇంతకాలంలో పదవిలో ఉండి, ప్రజలకు సేవలందించిన కార్పొరేటర్లు, మేయర్ ఇక నుంచి కూడా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయలన్నారు. ఈ సందర్భంగా మేయర్‌కు, కార్పొరేటర్లుకు ఈటల అభినందనలు తెలిపారు. పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ తాగునీటి కొరతతో అల్లాడిన నిజాంపేట్ ప్రజలకు నీటి ఎద్దడిని తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఎమ్మెల్యే చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ సాబేరు అలీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే సహించం: ఈటల

పేట్‌బషీరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే సహించేదిలేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొంపెల్లి మున్సిపల్‌లో కొన్ని నెలలుగా మురుగునీటి నిల్వతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెబ్రాస్‌విల్లాస్, రాయల్‌పార్కు, ఆవనిగార్డెన్స్, నూజివీడుసీడ్స్, అపర్ణ ఫాంగ్రో, సిల్వర్ లీఫ్ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరితో కలిసి ఈటల పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగునీటికి అడ్డంగా ఉన్న ప్రహరీకి రంధ్రం చేయించారు. అనంతరం ఈటల మాట్లాడుతూ కొంపల్లి పట్టణంలో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఈప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లవ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, రాష్ట్ర నాయకులు నరితారావ్, జిల్లా నాయకులు శివాజీరాజు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.2.05 కోట్లతో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులు

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): నిరంతర అభివృద్ధితోనే నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌ల్లో రూ.2.05 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ డివిజన్‌లోని ఇన్‌కాయస్ నుంచి సంతృప్తి హోటల్ వరకు రూ. 65 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు, 22వ డివిజన్‌లోని జిల్లా ఉన్నత పాఠశాల నుంచి ఎలీప్ చౌరస్తా వరకు రూ. 55 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, పైప్‌లైన్ పనులు, 24వ డివిజన్‌లో రూ. 55 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 25వ డివిజన్‌లో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బీఆర్ఎస్ ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత, బాలాజీ నాయక్, మాధవి, లక్ష్మీకుమారి, రాఘవేంద్రరావు, గాజుల సుజాత, రవికిరణ్, కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పరిటాల రవి వ్యక్తి కాదు వ్యవస్థ : సుకుమార్



పరిటాల రవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలు పార్టీల నాయకులు

దుండిగల్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పరిటాల రవి వ్యక్తి కాదు వ్యవస్థ అని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి సుకుమార్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్‌లోని పీఎస్‌హోమ్స్ గ్రౌండ్‌లో జరిగిన పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలకు, మతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పరిటాల రవి అని, ఆయన అడుగు జాడల్లో నేటి తరం నేతలు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు కొలన్ హన్మంత్‌రెడ్డి, బండి రమేష్, డాక్టర్ లీడర్ నర్సింహారెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, కాసాని వీరేష్‌ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, పరిటాల అసోసియేషన్ సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ, అనంతయ్య, కరుణాకరరావు, రమేష్, వంశీ, శివ, రామకృష్ణ పాల్గొని పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులర్పించారు.

స్పోర్ట్స్, డ్యూటీ మీట్‌లో సీఐ మల్లేష్‌కు మూడు బంగారు పతకాలు



డీజీపీ నుంచి గోల్డ్‌మెడల్స్ అందుకుంటున్న సీఐ మల్లేష్

జీడిమెట్ల, జనవరి 24(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనర్ పరిధిలో మూడు రోజుల పాటు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ మూడు గోల్డ్‌మెడల్స్ సాధించారు. ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్, మెడికో లీగల్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్లేష్‌కు మూడు గోల్డ్‌మెడల్స్ వచ్చాయి. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సమక్షంలో డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ఈమెడల్స్‌ను మల్లేష్ అందుకున్నారు.

డిజిటల్ హ్యూమానిటీస్‌పై ముగిసిన సదస్సు

దుండిగల్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా డిజిటల్ హ్యూమానిటీస్‌పై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసిందని సమన్వయకర్త సుధాదేవి తెలిపారు. వివిధరంగాల సంస్థలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు పాల్గొని సదస్సును విజయవంతం చేశారని సమన్వయకర్త సుధాదేవి తెలిపారు. విజ్ఞాన సాంకేతిక శాస్త్రల దృక్కోణాల మేళవింపు మానవత కేంద్రంగా డిజిటల్ భవిష్యత్ సదస్సులో ప్రజారోగ్య భద్రత వైద్యసేవలపై చర్చ కొనసాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ గురువారెడ్డి, ఆంగ్లభాష విభాగాధిపతి డాక్టర్ నీలవేణి, ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ సీడీ నాయుడు, డాక్టర్ చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

'వేల గొంతులు.. లక్ష డప్పులు' విజయవంతం చేయండి

గాజులరామారం, జనవరి 24(ఆంధ్రజ్యోతి): వేల గొంతులు.. లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి సీనియర్ నాయకులు ఇందురం తిరుపతి కోరారు. గాజులరామారం డివిజన్‌లోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో డప్పుల పదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కవి, కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న, రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు మేకల నర్సింహ హాజరై మాట్లాడారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గాజులరామారం మాదిగబస్తీలో ప్రచారం నిర్వహించారు. ఫిబ్రవరి 27న జరిగే ఉద్యమానికి కదిలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పు ఆరమాస్వామి, జోగు వెంకట్, విజయ్ భాస్కర్, బాబు, అంజనేయులు, శ్రీనివాస్, రాసమల్ల యాదగిరి, నర్సింహ, లక్ష్మణ్, శ్రీశైలం, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్

దుండిగల్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య ర్యాగింగ్ కలకలం రేపింది. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి ఈనెల 23న సాయంత్రం క్యాంటీన్ పరిసర ప్రాంతంలో ఉండగా అదే కళాశాలలో 2వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి ర్యూబిక్ క్యూబ్‌ను సెట్ చెయ్యాలంటూ ర్యాగింగ్ చేశాడు. దీంతో మనస్తాపానికి గురైన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొద్దిసేపటి తరువాత క్లాస్ రూమ్‌లో ఉన్న 2వ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థిని బయటకు పిలిచి దాడి చేశాడు. దీంతో సీనియర్లు కళాశాల నుంచి బయటకు వచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థిని దారికాచి మూకుమ్మడిగా దాడి చేశారు. గాయపడ్డ విద్యార్థి వెంటనే దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ సతీష్ తెలిపారు.

కారు ఢీకొని గాయపడ్డ వృద్ధ దివ్యాంగుడి మృతి

జీడిమెట్ల, జనవరి 24(ఆంధ్రజ్యోతి): చింతల్ భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలోని విజయనగర్ కాలనీలో దివ్యాంగుడైన వృద్ధుడిని పది రోజుల క్రితం ఓ కల్లుడిపో నిర్వాహకుడి కారు ఢీకొన్నది. పేద కుటుంబానికి చెందిన వృద్ధుడు వైద్యం అందక శుక్రవారం ఉదయం మృతిచెందాడు. స్థానికుల ద్వారా విషయం వెలుగులోకి రావడంతో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ సిబ్బందిని పంపించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళ్లితే. విజయ్‌నగర్ కాలనీలో హెచ్ఎంటీ కంపెనీలో టీ వ్యాపారం చేసే దళితుడైన మాలె శివాజీ(65), భార్య సుందరమ్మ పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఇతనికి రెండు కాళ్లు పనిచేయడం లేదు. నేలపైన చేతులతో తోసుకుంటూ భగత్‌సింగ్‌నగర్‌లో తిరుగుతుంటాడు. ఈనెల 14న భగత్‌సింగ్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై ఉండగా కల్లుడిపో నిర్వాహకుని కారు వేగంగా వచ్చి ఈ వృద్ధుడిని ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయం, కాళ్లు, చేతులు విరిగిపోయాయి. గుట్టుచప్పుడు కాకుండా మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించి రెండు రోజులు చికిత్స చేయించి ఇంట్లో వదిలేశారు. వృద్ధుడు వైద్యం అందక శుక్రవారం మృతి చెందినట్లు జీడిమెట్ల పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేలిన సిలిండర్.. ఎగిసిపడ్డ మంటలు

నిజాంపేట్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్, నిజాంపేట్ గ్రామ ప్రధాన రహదారి పక్కనే హెచ్‌బీ పెట్రోల్ బంక్ దగ్గరలో శుక్రవారం ఉదయం భారీ ప్రేలుడు సంభవించింది. ప్రధాన రోడ్డు పక్కనే జిమ్ ఫిట్‌నెస్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా, కొందరు దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెకు ఇచ్చారు. ఈ దుకాణాల్లో ఉన్న మూడు సిలిండర్లు భారీ శబ్దంతో పేలి మంటలు చెలరేగాయి. దీంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. వెంటనే స్థానికులు పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే మూడు దుకాణాలు కాలి బూడిదయ్యాయి. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పద్మారావును పరామర్శించిన శంభీపూర్ రాజు



పద్మారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): మాజీ డిప్యూటీ మేయర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును ఆయన నివాసంలో శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించారు. ఉత్తర ఖండ్ పర్యటనలో అస్వస్థతకు గురై, గుండెకు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న పద్మారావును శంభీపూర్ రాజు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పద్మారావును పరామర్శించిన వారిలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలమల్లు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ఉన్నారు.

'కిడ్నీ దందా చేస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి'

పేట్‌బషీరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ దందాకు పాల్పడుతున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ కొత్తపేట్‌లోని అల్కానంద్ ఆస్పత్రిలో కిడ్నీరాకెట్ దోపిడీ వెలుగు చేసిన నేపథ్యంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాంగారెడ్డినగర్ డివిజన్ ఐడీపీఎల్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, నర్సయ్య, ఎంఎస్.రెడ్డి, ఇమామ్, వంశీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ

కుత్బుల్లాపూర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ నర్సింహ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు చింతల్‌లోని రాయల్ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో ర్యాలీని ప్రారంభించి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభకనబర్చిన వారిని ఎంపిక చేసి ర్యాలీ అనంతరం బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున తరలిరావాలని ఉపకమిషనర్ నర్సింహ పిలుపునిచ్చారు.

30న ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

పేట్‌బషీరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలోని ముత్యాలమ్మ దేవాలయ నాల్గో వార్షికోత్సవం ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి ఆలయంలో ప్రత్యేకపూజలు, అమ్మవారి అలంకరణ, ఉదయం 10.30గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నామని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని. అసోసియేషన్ అధ్యక్షులు కె.సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి టి.నగేష్‌రెడ్డి తెలిపారు.

భట్టిని కలిసిన తెలంగాణ సిటిజన్ ఫోరం ప్రతినిధులు



ఉప ముఖ్యమంత్రితో సిటిజన్ ఫోరం ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తెలంగాణ సిటిజన్ ఫోరం ప్రతినిధులు శుక్రవారం మహాత్మా జ్యోతిరావుఫూలే భవనంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్‌కు చెందిన ఫోరం ప్రతినిధి, ఆటో బేటిక్స్ పరిశ్రమ డైరెక్టర్ సందీప్ కొట్టక్కి మాట్లాడుతూ కిందిస్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో గల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు రిటైర్డ్ ఐఏఎస్ వీకేసింగ్ ఆధ్వర్యంలో ఈ ఫోరం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. విద్య, ఆరోగ్యం, పురపాలక శాఖల్లో పనులు మెరుగుపర్చాలని, సమస్యలను గుర్తించి ఫోరం తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ శాఖలో అవినీతి జరుగకుండా ఉండేందుకు ప్రభుత్వం తరపున నోటీసులు జారీ చేయాలని ఉపముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ రిటైర్డ్ ఐజీ నర్సింహ, రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రన్ ఫర్ యూనిటీ మారథాన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏఎస్‌బీఎల్ 'రన్ ఫర్ యూనిటీ' మారథాన్‌ను నిర్వహిస్తోంది. రిపబ్లిక్ డే సందర్భంగా పోచారంలో 5కే, 10కే పరుగు పోటీలను పెడుతోంది. ఉదయం ఆరు గంటలకు ఏఎస్‌బీఎల్ స్ప్రింగ్స్ కమ్యూనిటీలో ఈ పోటీలు ప్రారంభమవనున్నాయి. దేశంలోని ప్రజాస్వామ్యం, సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పేందుకు, అలానే ప్రజల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచేందుకు ఈ రన్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బీజేపీ సూరారం డివిజన్ అధ్యక్షుడిగా కేశవ్‌యాదవ్



జీడిమెట్ల, జనవరి 24(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా మద్ద కేశవ్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కేశవ్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

వేణుకు నియామక పత్రం అందజేత



విశ్వహిందూ మహాసంఘ్ హైదరాబాద్ ఉపాధ్యక్షులుగా రంగారెడ్డినగర్‌కు చెందిన పరిష వేణు నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని విశ్వ హిందూ మహాసంఘ్ భారత రాష్ట్ర అధ్యక్షులు వైభవ్ సూర్య శుక్రవారం ఆయనకు అందజేశారు.

-పేట్‌బషీరాబాద్, జనవరి 24(ఆంధ్రజ్యోతి)

ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ఫిర్యాదు



వివాదస్పద వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై కేసు నమోదుచేయాలని జీడిమెట్ల సీఐ మల్లేశంకు ఫిర్యాదు చేసిన కుత్బుల్లాపూర్ యూత్‌కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

- జీడిమెట్ల, జనవరి 24(ఆంధ్రజ్యోతి)

సన్మానం



కొంపల్లి మున్సిపల్ నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్‌రెడ్డిని శుక్రవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో శాలువాతో సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

- షాపూర్‌నగర్, జనవరి 24(ఆంధ్రజ్యోతి)

విద్యార్థినికి లెక్చరర్ అసభ్యకర మెసేజీలు.. కేసు నమోదు

పేట్‌బషీరాబాద్ , జనవరి 24(ఆంధ్రజ్యోతి): ఓ విద్యార్థినికి వాట్సాప్ ద్వారా అసభ్యకర మెసేజ్‌లు పంపుతున్న లెక్చరర్‌పై కేసు నమోదైంది. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైసమ్మగూడలోని మల్లారెడ్డి వసతి గృహంలో ఉంటూ, మల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న విద్యార్థినికి లెక్చరర్ స్వామి వాట్సాప్‌లో అసభ్యకరమైన మెసేజ్‌లు పెడుతూ లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో విద్యార్థిని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా, వారు నిర్లక్ష్యం వహించడంతో బాధిత విద్యార్థిని రెండు రోజుల క్రితం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.